# ఏకాకి

దీపాంతర వాసంలో విముక్తి కోసం
ఒక మమేకం కోసం
నా అంతర్మధన పోరాటాన్ని ద్విగుణీకృతం చేస్తూ
కనిపించని రెండు తీగల్లో
మీ స్వరాలు
మీకు తెలీకుండా
మీ అందర్నీ స్పృశించి వస్తున్న ఆలోచనలు
కనిపించిన ఆకారాల్లోనూ
అక్షరాల్లోనూ
ఎవరో ఒకరిని నిరంతరం
దర్శిస్తున్న కళ్లు కలలు
అంతా అవిశ్రాంతం అవిశ్రాంతం
ఎంత గింజుకున్నా
బహుశా
సాయంత్రం పక్షి మనసు
ఎదురు చూస్తున్న చెట్టును చేరుకున్నప్పుడే
ఊరట, విశ్రాంతి